# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 21, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10



# జిల్లాలో హీట్‌వేవ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- ఎండల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- బస్సు స్టాండ్ రైల్వే స్టేషన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు: కలెక్టర్



ఇబ్రహీంపట్నం 20 ఏప్రిల్ ప్రజాజ్యోతి: ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్‌వేవ్) నేపథ్యంలో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రత (హీట్‌వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హీట్‌వేవ్ ప్రభావం వల్ల అలసట,

# ఉప్పల్--చిల్కానగర్ రహదారి పనులు ఆలస్యం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి ఉప్పల్ నుండి చిల్కానగర్ వెళ్లే అత్యంత రద్దీ రహదారి గత 3--4 నెలలుగా పనుల కారణంగామూసివేయబడడంతోస్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుకొత్త కాంక్రీట్ రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ పనులు ఎప్పుడు పూర్తవుతాయన్న విషయంలో స్పష్టత లేకపోవడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ రహదారి నాచారం ఇండస్ట్రియల్ ఏరియా మల్లాపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలకు వెళ్లే ముఖ్యమైన బస్ రూట్ కావడంతో ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ అవి కూడా ఇప్పటికే రద్దీగా ఉండటంతో పాటు, కొన్ని అంతర్గత రహదారుల పై కూడా పనులు కొనసాగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి ఈ పరిస్థితుల వల్ల ప్రజలు సమయానికి పనులకు చేరుకోలేకపోవడం అదనపు ప్రయాణ ఖర్చులు భరించాల్సి రావడం రోజువారీ జీవన విధానం



# స్కూళ్లకు సెలవులు

## పిల్లల బాధ్యత తల్లిదండ్రులదే

## పిల్లల భద్రత మన అందరిదీ



బషీరాబాద్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంవేసవి సెలవులు సందర్భంగా పాఠశాలలు మూసివేయడంతో పిల్లలు ఎక్కువ సమయంలో ఇంట్లో లేదా బయట గడుపుతున్నారు ఈ నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వాయించాలని అధికారులు సూచిస్తున్నారు. పిల్లలు బయటకు వెళ్ళినప్పుడు ఎక్కడికి వెళ్తున్నారు తెలుసుకోవడం అపరిచితులతో మాట్లాడకుండా జాగ్రత్తలు చెప్పడం రోడ్లపై ఆటలు ఆడకుండా నియంత్రించడం వంటి విషయాల్లో తల్లిదండ్రులు అప్రమత్తం ఉండాలి ముఖ్యంగా చెరువులు, బావులు వంటి ప్రమాదకర ప్రదేశాలకు పిల్లలను వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే ఎండ తీవ్రత దృష్ట్యా పిల్లలు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా చూసుకోవడం తగినంత నీరు తాగించడం ఆరోగ్యం పై దృష్టి పెట్టడం అవసరం. పిల్లల భద్రత కేవలం తల్లిదండ్రులే కాకుండా సమాజం మొత్తం బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు సహకరించాలని అధికారులు సూచిస్తున్నారు.

# కొందుర్గు ప్రభుత్వ ఆసుపత్రి "బ్యాడ్ కండిషన్"

- ఇదేనా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ తీరు..?
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసంతృప్తి
- కొందుర్గు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది పనితీరుపై జిల్లా వైద్యశాఖ అధికారితో ఫోన్లో మందలింపు
- ఆసుపత్రిలో ఔట్ పేషంట్ రికార్డు చూస్తే బాలేదనీ ఆగ్రహం
- జీతాలు ఇక్కడ పని షాబాద్ లోనా..? వెంటనే డాక్టర్ డిప్యూటేషన్ రద్దు చేయండి



# కొందుర్గు ప్రభుత్వ ఆసుపత్రి "బ్యాడ్ కండిషన్"

- ఇదేనా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ తీరు..?
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసంతృప్తి
- కొందుర్గు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది పనితీరుపై జిల్లా వైద్యశాఖ అధికారితో ఫోన్లో మందలింపు
- ఆసుపత్రిలో ఔట్ పేషంట్ రికార్డు చూస్తే బాలేదనీ ఆగ్రహం
- జీతాలు ఇక్కడ పని షాబాద్ లోనా..? వెంటనే డాక్టర్ డిప్యూటేషన్ రద్దు చేయండి



**కొత్తూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** జీతాలేమొ ఇక్కడ తీసుకుంటున్నారు.. పనేమో మరోచోట చేస్తున్నారు.. విధుల్లో ఉండాల్సిన సిబ్బంది పరస్పర అవగాహనతో బయటికి వెళ్ళిపోతున్నారు.. ఔట్ పేషెంట్స్ రికార్డు చూస్తే చాలా ఘోరంగా ఉంది బ్యాడ్ కండిషన్.. ఇదేనా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరు.. ? అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వైద్యశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కొందుర్గు మండలంలో ఆయా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం తర్వాత పీహెచ్సీలో 19 మంది విధుల్లో ఉన్నట్టు రిజిస్టర్ రికార్డు ఉందని అయితే కేవలం 5 మంది మాత్రమే ఇక్కడ ఉన్నారని? మిగతా సిబ్బంది డ్యూటీలో ఎందుకు లేరు అని ఎమ్మెల్యే శంకర్ డ్యూటీ డాక్టర్ అమృతా జోసఫ్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని పిలిచి వారి గురించి ఎమ్మెల్యే శంకర్ ఆరా తీశారు. మిగతా సిబ్బంది ఎక్కడికి వెళ్ళిపోయారని ప్రశ్నించారు. మీలో మీరు అండర్స్టాండింగ్ తో ఉన్నారా ఈ పద్ధతి బాగోలేదు అని డ్యూటీ డాక్టర్ ను మందలించారు. మరో డాక్టర్ ఎక్కడ అని ప్రశ్నించగా ఆమె షాబాద్ లో డిప్యూటేషన్ కింద వెళ్లిందని చెప్పారు. జీతాలు ఇక్కడ తీసుకొని సేవలు ఆ ఊరిలో అందిస్తారా ? మరి మన వద్ద ఉన్నవారు ప్రజలు కార వారికి సేవలు అవసరం లేదా అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం పద్ధతి డిప్యూటేషన్ క్యాన్సల్ చేయండి అని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. వెంటనే రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లలితతో ఫోన్లో మాట్లాడారు. ఇక్కడ నిర్వహణ తీరు బాగోలేదని రెండు రోజుల్లో ఇక్కడ విచారణ జరిపి నివేదిక అందించాలని ఆమెను ఆదేశించారు. అవుట్పేషన్స్ రికార్డు చూస్తే బాగోలేదని కేవలం 25 నుండి 30 మంది వస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయని ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున సేవలందిస్తుంటే ఔట్ పేషంట్ సంఖ్య ఎందుకు పడిపోయిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ పద్ధతి బాగోలేదని ఇక్కడ నిర్వహణ తీరును వెంటనే గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా అధికారికి సూచించారు. వెంటనే ఇక్కడ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నివేదిక అందజేయాలని ఒకవేళ తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే పరిస్థితి మరోలా ఉంటుందని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## నా లక్ష్యం - నా ధ్యేయం - డివిజన్ అభివృది

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో గల కేఎంఆర్ ఎస్టేట్స్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. మొత్తం రూ. 62. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యు ఎస్ ఒ ఎస్ బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, జిఎం కృష్ణ, డిజిఎం శ్రీహరి, మేనేజర్ సందీప్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కేఎంఆర్ ఎస్టేట్స్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాబిరెడ్డి, సెక్రటరీ వేణుబాబు, గనస్యం నాగేశ్వరరావు, శ్రీహర్ష, రవికుమార్, పర్వతాలు, సుకుమార్, శ్రీనివాసరావు, గౌతమ్ శ్యామ్, ప్రమోద్, ప్రవీణ్, సుకుమార్, సత్య, అలేఖ్య, అనూష, మౌనిక, లక్ష్మి, ప్రియాంక, మల్లేష్, పవన్, సాయి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికులందరూ గుర్తింపు కార్డు కలిగి ఉండాలి.



**-గుర్తింపు కార్డు లేని కార్మికులకు సంఘంతో సంబంధం లేదు.**

**- ప్రతినెల 1వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ కి వినతి పత్రం అందజేత.**

**- భవన నిర్మాణ కార్మికుల సేవ సంఘం మండల అధ్యక్షులు కర్రోళ్ల నరసింహ.**

**కొత్తూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** భవన కార్మికులందరూ ప్రతినెల 1వ తేదీన సెలవు దినంగా ప్రకటించాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ కి ఆ సంఘ అధ్యక్షులు కర్రోళ్ళ నరసింహ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవన కార్మికులందరూ సంఘ గుర్తింపు కార్డు తప్పక పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు లేని కార్మికులకు ఎలాంటి విపత్కర పరిస్థితిలు వస్తే భవన కార్మికుల సహకార సంఘానికి ఏ మాత్రం సంబంధం లేదని చెప్పారు. సంఘం ద్వారా కార్మిక గుర్తింపు కార్డు. ఉన్న కూలీలకు ప్రమాద భీమ సౌకర్యం ఉందని తెలిపారు. గుర్తింపు కార్డు లేని కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే సంఘ ఏమాత్రం సహకరించదని వివరించారు. సంఘం నిర్ణయించిన ధరల ప్రకారం కూలీలు కూలి డబ్బులు తీసుకోవాలని, ఎక్కువ ధరలకు పని చేస్తే ఇంటి యజమాని కి జరిమానా విధిస్తామని అన్నారు. పరిశ్రమ యాజమాన్యాలు అవసరానికి డబ్బులు ఎక్కువగా ఇచ్చి పనులు చేయించుకుంటున్నారని, అట్లాంటి వారికి 5 వేలు జరిమానా విధిస్తామని అన్నారు. పని వద్ద ఒత్తిడి ఎక్కువై పనులు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారని గుర్తింపు కార్డు లేనివారి పట్ల యాజమాన్యాలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మా సంఘం కార్మిక గుర్తింపు కార్డు లేని వారికి పని వద్ద ప్రమాదం జరిగితే మా సంఘానికి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ జాఫర్, సెక్రెటరీ కర్రోళ్ల రామచంద్రయ్య, గాలిగాని ఇస్తారి, అల్లాడ యాదయ్య, స్టేషన్ తిమ్మాపూర్ జగన్, కోటేశ్వర్ రావు, రమేష్, శేషగిరి, ఓబయ్య, రఘు రెడ్డి, పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గణేష్ మొధుగు నియామకం



**ఉప్పల్, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు మేడ్చల్ – మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఎక్స్క్యూటివ్ మెంబెర్స్ గా గణేష్ మొధుగు ను సంస్థ చైర్మన్ మాధవ్ నియమించారు. మేడ్చల్– మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమితులైన గణేష్ మొధుగు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్, మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని వెల్లడించారు. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. "సంస్థ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందించి బాధితులకు న్యాయం చేస్తానని అన్నారు. నా నియామకం బాధ్యతను మరింత పెంచినట్లుందని వారు అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన మేడ్చల్ – మల్కాజ్గిరి డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ డిమాండ్




**మొయినాబాద్: ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల కేంద్రంలో ఉన్న చైతన్య డీమ్డ్ యూనివర్సిటీపై ఎస్ఎఫ్ఐ తీవ్ర ఆరోపణలు చేసింది. యూనివర్సిటీలో సుమారు 1300 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారిలో దాదాపు 560 మందిని ఉద్దేశపూర్వకంగా ఫెయిల్ చేసి బ్యాక్లాగ్ ఫీజులు వసూలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆరోపించారు. 560 మంది విద్యార్థులను ఫెయిల్ చేసినప్పటికీ, 92 శాతం విద్యార్థులు పాసయ్యారని చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. చేవెళ్లలో నడుస్తున్న ఎన్ఐఏటి సంస్థకు సరైన అనుమతులు లేవని, అక్కడి విద్యార్థులను చైతన్య యూనివర్సిటీ విద్యార్థులుగా చూపించి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కావాలని బ్యాక్లాగ్ పేరుతో పరీక్ష ఫీజులు దండుకోవడానికే విద్యార్థులను ఫెయిల్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూజీసీ (యూనివర్సిటీస్ గ్రాంట్ కమిషన్), ఉన్నత విద్యాశాఖలకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. చైతన్య యూనివర్సిటీకి నిజాయితీ ఉంటే విద్యార్థులకు రివాల్యుయేషన్ అవకాశం కల్పించి, వారు రాసిన జవాబు పత్రాలను చూపించాలని సవాల్ విసిరారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే యూనివర్సిటీ ముందు నిరవధిక ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ గౌడ్, మాల చందు, విద్యార్థులు పాల్గొన్నారు.

## "ఆత్మ రక్షణ కోసం కరాటే

### గోపాల్ ముదిరాజ్ కాలనీ అధ్యక్షులు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ డివిజన్ లోని మాధవ నగర్ కమ్యూనిటీ హాల్ విద్యార్థినీ విద్యార్థులకు కరాటే బెల్టు పోటీలను కరాటే మాస్టర్ డి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ ఒక కరాటే ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నారు ఈరోజు బెల్ట్ గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు రేపటి భవిష్యత్తులో ఆత్మరక్షణ ఎలా ప్రవర్తించాలోనేర్పించడం జరుగుతుంది అని వారు కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో యోధ గుజ్జారియో గ్రాండ్ మాస్టర్ జి విట్టల్ స్టేట్ ప్రెసిడెంట్ రాధా శ్యాంత్రివారి ప్రధాన కార్యదర్శి ఎం రఘు కుమార్ సీనియర్ కరాటే మాస్టర్ ప్రవీణ్ శ్రీకాంత్ విజయ్ విజయ్ సేనా రెడ్డి పల్లెల నరసింహారెడ్డి రాజేష్ యాదవ్ విక్రమ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## నేడు పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం పాట


ANNEXURE (S.H.O. Hayathnagar)

| Sl. No | Crime.No. | Type of vehicle | Vehicle.No |
| --- | --- | --- | --- |
| | S.H.O. Hayathnagar | | |
| 1 | 31/2025, Dt.05.04.2025 (N.D.P.S Case) | Honda Dio | TS.07.HB.2061 |
| 2 | 44/2025, Dt.14.05.2025 (N.D.P.S Case) | Honda Dio | T6.07.Q.5827 |
| 3 | 54/2025, Dt.09.06.2025 (N.D.P.S Case) | Honda Activa | TS.07.K6.0038 |
| 4 | 77/2025, Dt.11.07.2025 (N.D.P.S Case) | Hero Honda Splendor Plus | AP.29.Q.5492 |
| 5 | 78/2025, Dt.12.07.2025 (N.D.P.S Case) | Ather Rizta | T6.07.V.5290 |
| 6 | 93/2025, Dt.29.07.2025 (N.D.P.S Case) | Hyundai Eon Era Plus | OD.07.G.5290 |
| 7 | 101/2025, Dt.15.08.2025 (N.D.P.S Case) | Honda CB Shine | Nil |
| 8 | 134/2025, Dt.07.11.2025 (N.D.P.S Case) | Kia Carens | OD.30.G.8236 |
| 9 | 36/2024, Dt.21.04.2024 (N.D.P.S Case) | Honda Shine | AP.29.BT.3683 |
| | 100/2024, | | |

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడ్డ 12 వాహనాలను నిబంధనల మేరకు చట్టపరంగా నిబంధనల మేరకు నేడు ఉదయం 10 గంటలకు హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో వేలం వేయడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనేందుకు 8712658743 ఫోన్ నెంబర్,లేదా నేరుగా హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదించవచ్చునని హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె. ధన్వంత్ రెడ్డి తెలిపారు.

## మహనీయుల జాతరను విజయవంతం చేద్దాం

**- బిజెపి ఆధ్వర్యంలో మహనీయుల జాతర పోస్టర్ ఆవిష్కరణ**




**చేవెళ్ల, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో ఈ నెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్లలోని బీజేపీ కార్యాలయంలో మహనీయుల జాతరకు సంబంధించిన గోడపత్రికను కమిటీ సభ్యులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తూ వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయుల జయంతి కార్యక్రమాల సందర్భంగా నిర్వహించే ఈ జాతరలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు అత్తెల్లి మనీషా అనంత్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, కరికె మీనాక్షి సత్యనారాయణ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, మల్లేష్, రామస్వామి, బిజెపి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్, శేఖర్ రెడ్డి, జై సింహా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రకుంట హిందూ స్మశాన వాటికకు మంచి రోజులు



**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** ఎర్రగుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీ ఎన్నిక అనంతరం మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసినప్పుడు మాజీ కార్పొరేటర్ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. స్మశాన వాటికలో పిచ్చి చెట్లు అనవసరమైనటువంటి ఎండిపోయిన చెట్లు చెట్ల కొమ్మలు మట్టి కుప్పలు వీటన్నింటి వల్ల స్మశాన వాటిక పూర్తిగా వీటితో ఆక్రమించు కోవడం జరిగింది దీనివల్ల స్మశాన వాటిక ఎక్కడి వరకు ఉంది ఎలా ఉంది రాబోయే రోజుల్లో మూడు కోట్ల రూపాయల వైకుంఠధామం పనులు ఏ విధంగా చేయాలో అర్థం కావడం లేదని తక్షణమే స్మశానవాటికలోని పిచ్చి చెట్లు ఎండిపోయిన చెట్లు మట్టి కుప్పలు అన్ని తొలగించి శుభ్రపరచాలని మాజీ కార్పొరేటర్ సొంత ఖర్చులతో గత రెండు రోజుల నుంచి జెసిబి ని ఏర్పాటు చేయించడం జరిగింది స్మశాన వాటిక కమిటీ రెండు రోజుల నుంచి దగ్గరుండి స్మశాన వాటికను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక నూతన కమిటీ అధ్యక్షులు మూర్తి నాగరాజు ప్రధాన కార్యదర్శి ఎడ్ల కార్తీక్ కోశాధికారి కొమ్మ గళ్ళ కౌశిక్ బందెలమనోజ్ సందీప్ బొడ్డు శివ విష్ణు శ్రీకాంత్ శంకర్ పరిశి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్కిన్ హీల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం

**- డాక్టర్ శ్రీను చంద్రాస్ ఎండి గోల్డ్ మెడలిస్ట్**

**- డాక్టర్ సత్యనారాయణ రావుల**




**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో స్కిన్ హిల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీను చంద్రాస్ మాట్లాడుతూ చర్మం మరియు జుట్టు సమస్యల కోసం సాధారణ చికిత్సలలో అన్ని రకాలుగా అడ్వాన్సగా మన స్కిన్ క్లినిక్ అందించబడునని అన్నారు మనకు లేజర్ యాంటీ మేజిక్ విధానాలు బొల్లి మరియు మంగు మచ్చల నివారణ ట్రీట్మెంట్స్ చక్కటి హెయిర్ పి ఆర్ పి జి ఎఫ్ జి ట్రాన్స్పర్ లేషన్ చేయబడునని ఈ సందర్భంగా అన్నారు ఇంత చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నూతన టెక్నాలజీతో రూపొందుకున్న క్లినిక్ ప్రతి ఒక్కరు సంప్రదించాలని ఈ సందర్భంగా అన్నారు పెరాక్సైడ్ మొటిమలకు మరియు పి ఆర్ పి థెరపీ జుట్టు పెరుగుదలకు వంటివి ఉన్నాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి, యాంటీబయాటిక్స్, లేజర్ థెరపీ లేదా ప్రిస్క్రిప్షన్ క్రీమ్‌లను డాక్టర్ సలహా మేరకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు ముఖ్యమైన చర్మ సౌందర్యం జుట్టు మరియు చర్మంపై ఎరుపు రంగును తగ్గించటానికి అన్ని రకాల ట్రీట్మెంట్ మా వద్ద ఉన్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ రావుల డాక్టర్ వెంకటరమణ రావుల డాక్టర్ మహాలక్ష్మి రావుల సిబ్బంది స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# సిగ్నల్ ఏర్పాటు చేయండి దారి వదలండి

**- జోనల్ కమిషనర్ కు సాయిజెన్ వినతి**



**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** నాచారం ప్రధాన రహదారి లో ఇదివరకు రాఘవేంద్ర నగర్ కు వెళ్లే వారికి అలాగే కార్తికేయ నగర్ వెళ్లే వారికి రోడ్డు మధ్యలో ఒక ఓపెనింగ్ ఉండేను కొన్ని కారణాల వల్ల ఈ ఓపెనింగ్ ను మూసి వేయడం జరిగింది. దారి మూసివేసిన తరువాత రాఘవేంద్ర నగర్ వెళ్లే వారికి ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవలసి వస్తున్నది. నాచారం మహంకాళి ఆలయం ముందు ఒక ఓపెనింగ్ ఉన్నది ఇక్కడి నుండి ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ చేసుకొని రావాలంటే సుమారు ఒకటిన్నర కిలోమీటర్ వెళ్లి రావలసి వస్తున్నది. అందువల్ల చాలా వరకు మహంకాళి గుడి నుండి రాంగ్ రూట్ లో రాఘవేంద్ర నగర్ కు వెళ్తున్నారు. వెళ్లే సమయంలో చాలా ఇదివం-కు యాక్సిడెంట్లు కూడా అయ్యాయి ట్రాఫిక్ వాళ్ళు చాలా లు కూడా రాస్తున్నారు అయినా కానీ ఎవరు ఈఎస్ఐ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవడం లేదు. రాఘవేంద్ర నగర్ ఒకటే కాలనీ కాకుండా శ్రీ రాఘవేంద్ర నగర్ న్యూ రాఘవేంద్ర నగర్ ఇందిరానగర్ శాంతి గార్డెన్స్ అన్నపూర్ణ కాలనీ సాయి నగర్ కాలనీ వారు అందరు కూడా చాలా వరకు ఒకటిన్నర కిలోమీటర్ దూరం వెళ్లలేక రాంగ్ రూట్లో వస్తున్నారు ఇదే విషయమై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారికి ఇదివరకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ గారికి ట్రాఫిక్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా రాఘవేంద్ర నగర్ కు వెళ్లే దారి ఓపెన్ చేయటానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. కానీ సిగ్నల్ ఏర్పాటు కాకపోవడంతో దారిని ఇప్పటివరకు ప్రారంభించలేదు కావున తక్షణమే సిగ్నల్ ఏర్పాటు చేసి రాఘవేంద్ర నగర్ వెళ్లే వారికి అలాగే కార్తికేయ నగర్ వెళ్లే వారికి అవస్థలు లేకుండా చూడాలని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఐఏఎస్ గారిని బారాస రాష్ట్ర నాయకులు సాయిజెజరిగింది పత్రం అందజేయడం జరిగింది సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సిగ్నల్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ మాజీ బారాస అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి గుజ్జరి చంద్రశేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ కాలనీలో డాక్టర్ వాటర్ ప్లాంట్ ని ఖాళీ చేయించండి



**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** బోడుప్పల్ సర్కిల్ 10వ, డివిజన్లో ఇందిరానగర్ కాలనీలో డాక్టర్ వాటర్ ప్లాంట్ ని లీజు గడువు ముగిసినందున డాక్టర్ వాటర్ ప్లాంట్ ని ఖాళీ చేయించి ఆ స్థలాన్ని కాలనీ ప్రయోజనాలకు ఉపయోగించ వలసిందిగా కాలనీలో వివిధ పార్టీ నాయకులు డిప్యూటీ కమిషనర్ శైలజ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. కాలనీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఇందిరా నగర్ కాలనీ లో సంక్షేమ సంఘం స్థలాన్ని సుమారు 18 సంవత్సరాల క్రితం డాక్టర్ వాటర్ ప్లాంట్ కు లీజుకు ఇవ్వడం జరిగినది. ప్రస్తుతం ఈ లీజు గడువు పూర్తి అయినప్పటికీ సంబంధిత వారు ఇప్పటికీ అదే స్థలంలో డాక్టర్ వాటర్ ప్లాంట్ ని యధావిధిగా కొనసాగిస్తున్నారు. దీని వలన మా కాలనీ ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నది మరియు సంక్షేమ సంఘం కార్యకలాపాలకు స్థలం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. కావున దయచేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి డాక్టర్ వాటర్ ప్లాంట్ ని వెంటనే ఖాళీ చేయించి ఆ స్థలాన్ని సంక్షేమ సంఘంగానికి స్థలాన్ని మాకు తిరిగి అప్పగించవలసిందిగా కాలనీవాసులుగా మిమ్మల్ని కోరుతున్నాము. మాజీ వార్డ్ సభ్యులు సాయిని అమృతం, మాజీ కో ఆప్షన్ సభ్యులు బత్తుల సుగుణ సత్యనారాయణ, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్, మహాజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ బిక్షపతి, కాలనీవాసులు ఏ రాములు, మంగ నరసింహ, కె నర్సింగరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8 లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**ముఖ్య అతిథి గా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**చలివేంద్రమును ఏర్పాటు చేసిన హబ్సిగూడ డివిజన్ ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్**

**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారుఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ స్వీట్ నెంబర్ 8 –హబ్సిగూడ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ని పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. హబ్సిగూడ;ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలు వాసవి సెక్రటరీ మమత ట్రెజరర్ శిల్పా కమిటీ మెంబర్స్ పద్మజ ఫ్రాంక్లిన్ సందీప్ సుమతి ఎం.జగన్ మోహన్ రెడ్డి జయిశ్రీ,వాణి,హరిహర వర్మ,ఆంజనేయులుసీమ,మల్లారెడ్డి,దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి ఎక్స్ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి డిస్ట్రిక్ట్ ఎక్స్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్ మురళి ముదిరాజ్ రాజు నాయక్,గుండు రాజు, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# టెక్నాలజికల్ యూనివర్సిటీలో కరువైన టెక్నాలజీ

## -పీహెచ్‌డీ స్కాలర్స్ చల్లా రామకృష్ణ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :**జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో సీసీటీవీ సర్వైలెన్స్ వ్యవస్థలో ఉన్న తీవ్ర లోపాలపై పరిశోధక విద్యార్థులు, బీటెక్ విద్యార్థి ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. క్యాంపస్‌లో జరుగుతున్న అనేక ఘటనలకు సరైన ఆధారాలు లేకపోవడానికి ప్రధాన కారణం సమర్థవంతమైన సీసీటీవీ వ్యవస్థ లేకపోవడమేనని వారు పేర్కొన్నారు. కొన్నిచోట్ల సీసీటీవీ ఫుటేజీ రికార్డ్ అయినప్పటికీ, అది తొలగించబడటం లేదా మార్పులు చేయబడటం వంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కిన్నెర హాస్టల్ వద్ద జరిగిన ఘటనలో సీసీటీవీ ఫుటేజీ తొలగించబడినట్లు సమాచారం రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీని "టెక్నాలజికల్ యూనివర్సిటీ"గా పిలుస్తున్నప్పటికీ, ప్రాథమిక భద్రతా టెక్నాలజీ వ్యవస్థలు లేకపోవడం బాధాకరమని విమర్శించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా క్యాంపస్ మొత్తం మీద సమగ్ర సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా హాస్టల్స్, గేట్లు, గ్రౌండ్స్, అకాడమిక్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియంలు, ఇతర ముఖ్య ప్రదేశాలలో కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజీని సురక్షితంగా నిల్వ చేయడం, కనీసం 90–180 రోజుల వరకు రికార్డులను భద్రపరచడం, ఫుటేజీ యాక్సెస్‌ను ఉన్నతాధికారులకు మాత్రమే పరిమితం చేయడం, సిస్టమ్‌పై క్రమం తప్పకుండా ఆడిట్లు నిర్వహించడం వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిథాని సందీప్ గౌడ్, బీటెక్ విద్యార్థులు సాయిరామ్, హర్ష, సంపత్, మనీష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న పండుగ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** మలన్న పండుగ (పట్నాలు) సందర్భగా ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఐలేష్ నివాసానికి వెళ్ళిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏఐ ప్రత్యామ్నాయం కాదు శక్తివంతమైన రెండో అభిప్రాయం:డా. సోమరాజు

**-ఒక నగరానికి అసలైన సంపద చెట్లలో నిశ్శబ్దంగా నిలిచి ఉంటుంది:పర్యావరణ కథకుడు ఉదయ్ కృష్ణ**

**-రాజకీయాల్లో కేవలం మృదుత్వం కోసం మరిన్ని మహిళలు అవసరం లేదు---నిజాయితీ, లక్ష్యం,**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):**టెడ్ హైదరాబాద్ 2026 ఆదివారం వట్టినగులపల్లి, గండిపేట్ సమీపంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ దగ్గర ఉన్న అక్షయ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఫైర్–యుపి అనే థీమ్‌తో 14 మంది ఆలోచనాపరులు, సృష్టికర్తలు,మార్పుకు దారితీసే నాయకులు ఒకే వేదికపై కలిశారు. అల్లు అరవింద్ వంటి ప్రముఖులతో పాటు 1,200 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరై, ప్రేరణాత్మక ఆలోచనలు మరియు ప్రయాణాలను ఆస్వాదించారు. కార్యక్రమం అంతటా నాలుగు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన టెడ్ హైదరాబాద్ సముదాయం ఇప్పటివరకు 7,000 మందికి పైగా ప్రభావం చూపుతూ, వాస్తవ ప్రపంచ మార్పుకు దోహదపడే ఆలోచనలకు వేదికగా కొనసాగుతోంది. విక్రమ్ వెంకటాపురం అందించిన ఉత్సాహభరిత పర్కషన్ ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమైంది. స్పర్శ్ హాస్పిస్ వ్యవస్థాపకుడు డా.ఎం. సుబ్రహ్మణ్యం జీవితాంత సంరక్షణపై మాట్లాడారు. చికిత్స సాధ్యం కాకపోతే సంరక్షణ ప్రారంభం కావాలి. ప్రతి



ఒక్కరికీ గౌరవంతో మరణించే హక్కు ఉంది, అని తెలిపారు. తన సంస్థ ఇప్పటివరకు 15,000 మందికి పైగా రోగులకు సేవలందించినట్లు చెప్పారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 15 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నప్పటికీ, 5% కన్నా తక్కువ మందికి మాత్రమే పల్లియేటివ్ కేర్ అందుతోందని ఆయన పేర్కొన్నారు. వ ంరణం వైద్య రంగం వైఫల్యం కాదు, అని ఆయన అన్నారు. పి పెడియాట్రిషన్ డా. శివరంజని సంతోష్, తప్పుదారి పట్టించే ా=ా ఉత్పత్తులపై ఎనిమిదేళ్ల న్యాయ పోరాటాన్ని వివరించారు. ఒక సాధారణమైన ఓఆర్ఎస్ విషయంలో కూడా తప్పుదారి పట్టించే సమాచారం ప్రాణాలకు ప్రమాదకరం, అని హెచ్చరిస్తూ ప్రజల్లో అవగాహన అవసరాన్ని సూచించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన కరాటే కోచ్ రితేష్ తివారి స్కిల్ యాజ్ సర్వీస్ శక్తిని వివరించారు. 25 సంవత్సరాలుగా 67,000 మందికి పైగా, ముఖ్యంగా యువత మరియు బాలికలకు స్వీయరక్షణ శిక్షణ అందించారు. నాకు సంపద లేకపోయినా, నాకున్న నైపుణ్యాన్ని సేవగా అంది ంచాను, అని అన్నారు. ఉత్తమ్ కుమార్ డెఫ్లెండ్నెస్ వాస్తవాలను తెలియజేస్తూ, 5 లక్షల మందికి పైగా భారతీయులకు ఇది రోజువారీ జీవితం అని గుర్తు చేశారు. సమస్య వికలాంగతలో కాదు, సమాజ నిర్మాణంలో ఉంది, అని ఆయన అన్నారు. హేమాక్షి మేఘాని విలువల ఆధారిత రాజకీయ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, "మంచి నాయకులు మాత్రమే కాదు, లోతైన నాయకులు అవసరం, అన్నారు. రాజకీయాలు చెడ్డవని అంటాం, కానీ మార్పు కోసం మనమే ముందుకు రావాలి, అని చెప్పారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కెపి హెచ్బి డివిజన్ అధ్యక్షుడు సత్తార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కెపి హెచ్బి డివిజన్ అధ్యక్షుడు సత్తార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్లిన గొప్ప విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అదేవిధంగా అమరావతిని సైతం ఇలానే ముందుకు తీసుకొని వెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు సాగే దిశగా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

# విద్యార్థులకు తలసేమియా వ్యాధిపై అవగాహనా కార్యక్రమం



**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో బ్లడ్ వారియర్ సంస్థ సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ హెల్త్ భాగ్య క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు తలసేమియా అనే జన్యుపరమైన వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ తలసేమియా వంటి జన్యుపరమైన వ్యాధులను హెచ్పీఎల్సీ ( హెచ్ పి ఎల్ సి )పరీక్ష ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సాధారణంగా ఈ పరీక్షకు ఎక్కువ ఖర్చు



అవుతుందని, అయితే కళాశాల విద్యార్థుల కోసం తపాడియా పరీక్షా కేంద్రం వారు ఉచితంగా హెచ్పీ ఎల్సీ పరీక్ష నిర్వహించేందుకు ముందుకు వచ్చారని అన్నారు. విద్యార్థుల్లో ఎవరైనా తలసేమియా బాధితులుగా గుర్తించినట్లయితే వారికి అవసరమైన రక్తదాతలను ఏర్పాటు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థుల నుండి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ వారియర్ సంస్థ కోఆర్డినేటర్ రాజాసింగ్ నిఖిల్, నిఖిల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సి హెచ్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జల్దా విశ్వనాథ్ కుమార్, హెల్త్ భాగ్య క్లబ్ కన్వీనర్ డా. చంద్రసాగర్, డా. జి. తిరుపతయ్య వి. అనురాధ, కె. స్రవంతి, ఎం. స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ రమాదేవి, ఎంపీడీవో రాధా రాణి**

**-కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు, మెడికల్ కిట్ల పంపిణీ**

**-అత్యధిక కూలీలంతా పనులు వినియోగించుకోవాలి**



**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** మొండిగౌరెల్లిలో ఉపాధి హామీ కూలీలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల్ని ఎంపీడీవో రాధా రాణి, సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెరుగైన ఉపాధి కోసం కూలీలు అంతా ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పనులు లేని కూలీలకు ఉపాధి హామీ పనులు తోడ్పడుతాయన్నారు. ఎండలు అధికం అవుతున్న నేపథ్యంలో కూలీలు త్వరగా పనులు ముగించుకోవాలని చెప్పారు. కూలీలందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కూలీలంతా ఎక్కువ సంఖ్యలో పనులు వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కూలీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## బసవేశ్వర బోధనలు.. నేటి తరానికి ఆదర్శం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** సమాజంలో కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వం నెలకొల్పేందుకు బసవేశ్వర చేసిన బోధనలు నేటి తరానికి ఎంతో ఆదర్శమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణంలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా, ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బసవేశ్వర సమాజ సంస్కరణలకు చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సమానత్వం, శ్రమకు గౌరవం, సత్యనిష్ఠ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘం సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తున్నాం

**బియన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**

**నందివనపర్తిలో సిసి రోడ్డు పనుల ప్రారంభం**



**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నందివనపర్తి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నంది వనపర్తిలో రూ. 20 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనుల్ని శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామంలో అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనుల్ని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీలతమహేందర్, తెల్గమల్ల భవాని నరేందర్, మూలి రమేష్, సబావత్ హరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, నాయకులు తెల్గమల్ల రవి, కొంగరి యాదగిరి, ఎండి షాహిద్, తదితరులు పాల్గొన్నారు.

## అస్మత్‌పేట్ 264వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి హామీ

**- అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 20.(ప్రజా జ్యోతి):** అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని లహరి అపార్ట్మెంట్ నివాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు మంచినీటి సరఫరా లోపం, వీధి దీపాల సమస్యలు, శానిటేషన్ లోపాలు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వెంటనే సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన నివాసులకు భరోసా కల్పిం చారు. ఈ సందర్భంగా లహరి అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అపార్ట్మెంట్ చైర్మన్ ఆలూరి శేఖర్ యాదవ్ గారు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్--చిల్కానగర్ రహదారి పనులు ఆలస్యం.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** ఉప్పల్ నుండి చిల్కానగర్ వెళ్లే అత్యంత రద్దీ రహదారి గత 3--4 నెలలుగా పనుల కారణంగామూసివేయబడడంతోస్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుకొత్త కాంక్రీట్ రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ పనులు ఎప్పుడు పూర్తవుతాయన్న విషయంలో స్పష్టత లేకపోవడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ రహదారి నాచారం ఇండస్ట్రియల్ ఏరియా మల్లాపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలకు వెళ్లే ముఖ్యమైన బస్ రూట్ కావడంతో ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ అవి కూడా ఇప్పటికే రద్దీగా ఉండటంతో పాటు, కొన్ని అంతర్గత రహదారులపై కూడా పనులు కొనసాగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి ఈ పరిస్థితుల వల్ల ప్రజలు సమయానికి పనులకు చేరుకోలేకపోవడం అదనపు ప్రయాణ ఖర్చులు భరించాల్సి రావడం రోజువారీ జీవన విధానంలో అంతరాయం కలగడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు స్థానికులు సంబంధిత అధికారులను కోరుతూ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా రహదారిని పూర్తి చేయాలని, ప్రజల



ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సమానత్వ తాత్వికుడు.. బసవేశ్వరుడు

**- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ నాయకులు**



**చేవెళ్ల, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** కుల, లింగ, వర్ణ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వానికి నాంది పలికిన మహాత్మా బసవేశ్వరుడు బోధనలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని బీజేపీ కౌన్సిలర్లు అన్నారు. బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, మీనాక్షి సత్యనారాయణ, పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ.. 12వ శతాబ్దానికి చెందిన తాత్వికుడు బసవేశ్వరుడు సమానత్వానికి ప్రతీకగా నిలిచి సమాజంలో అసమానతలను తొలగించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. కుల, మత భేదాలను చెరిపివేస్తూ ప్రతి మనిషి సమానమే అన్న సందేశాన్ని ఆయన ఇచ్చారని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటి సమాజంలోనూ ప్రాసంగికమేనని, యువత వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు బసవేశ్వరుని తత్వాలు అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, జిల్లా యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి...**

**- సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు...**



**ఇబ్రహీంపట్నం 20 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా



సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ),జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**- ఘనంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో కేక్ కట్ చేసిన తెలుగు యువత నాయకులు బజారు హేమంత్ కుమార్ గౌడ్**

**ఉప్పల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉప్పల్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు! అనంతరం ఉప్పల్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో దాదాపు 2000 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ప్రొ॥ జ్యోత్స్న తిరునగరి టీజీకే మూర్తి సీనియర్ పబ్బతి శేఖర్ రెడ్డి, అంతగళ్ళ అశోక్, కృష్ణారెడ్డి, డాక్టర్ రాంబాబు, ఓబయ్య, సాయి నాగార్జున, శివ కెపి, ఇంతియాజ్, విష్ణు గౌడ్, అంకమ్మరావు, ముఖేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అధిముల రాముపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు

**- నిధుల గోల్‌మాల్‌పై ప్రశ్నించినందుకే కక్షసాధింపు చర్యలు**

**- దళిత సంక్షేమ సంఘం కోశాధికారి సుంకే దీప్తి**



**బాలానగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు అధిముల రాము పై ఇటీవల కొన్ని దినపత్రికల్లో వచ్చిన కథనాలను సంఘం క్రియాశీల సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆ వార్తలు కేవలం దుష్ప్రచారమేనని కొట్టిపారేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల వేళ ఎమ్మెల్యేను మభ్యపెట్టారన్న వార్తల్లో నిజం లేదని, వ్యవస్థాపక సభ్యులుగా తాము ఎంతో కాలంగా సంఘం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నామని సభ్యులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం కోశాధికారి సుంకే దీప్తి మాట్లాడుతూ సంచలన విషయాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన జయంతి ఉత్సవాలకు వచ్చిన విరాళాలు, ఖర్చుల వివరాలను అడిగినందుకే తమపై బురదజల్లుతున్నారని ఆమె ఆరోపించారు."సంఘానికి రావాల్సిన విరాళాలను కొందరు తమ వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. దీనిపై వివరణ కోరినందుకే మాపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు."సుంకే దీప్తి, కోశాధికారి. కనీసం ప్రాథమిక సమాచారం సేకరించకుండా, తమ వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా వార్తలు ప్రచురించడం పట్ల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది పత్రికా విలువలకే విరుద్ధమని వారు పేర్కొన్నారు. సంఘంలో ఉన్న అంతర్గత విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అంతే తప్ప అనవసరమైన ఆరోపణలతో దళిత సంక్షేమ సంఘం ప్రతిష్టను బజారున పడేయవద్దని సభ్యులు కోరారు. తక్షణమే సంఘం పేరుతో ఒక అధికారిక బ్యాంకు ఖాతా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొని అధిముల రాముకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

# అంబేద్కర్ ఆశయాలకు అంకితభావం...రాజగృహ, చైత్యభూమిలో కర్కనాగరాజు కుటుంబం ఘన నివాళి



**బాలానగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పీడిత ప్రజలకు దారిదీపంగా నిలిచిన మహామానవుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రాలైన ముంబైలోని రాజగృహ, చైత్యభూమిలను తెలంగాణ అంబేద్కరైట్ కుటుంబం ఘనంగా సందర్శించింది. సోమవారం ముంబైలోని దాదర్ ప్రాంతంలో ఉన్న ఈ చారిత్రాత్మక ప్రదేశాలకు హైదరాబాద్ నుంచి విచ్చేసిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, ప్రముఖ కార్మిక నాయకులు కర్కనాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి చేరుకుని బాబాసాహెబ్‌కు భక్తిశ్రద్ధలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్కనాగరాజు మాట్లాడుతూ "రాజగృహ, చైత్యభూమి వంటి బహుజన చారిత్రాత్మక ప్రదేశాలు మా ఉద్యమానికి అపారమైన బలం ఇస్తాయి. బాబాసాహెబ్ ఆలోచనలు మా జీవితాలకు మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం మరింత శ్రమించేందుకు ఇక్కడే ప్రతిజ్ఞ చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో స్వాగతం పలికిన ముంబై నాయకులు, స్థానిక ఎం.టి.బి.ఎఫ్ నాయకులు, గాయకులు భీంరత్న మాలజీ, బొమ్మ రాములు మహరాజ్, జర్నలిస్ట్ గుర్రం నరేష్ మహరాజ్, రమేష్ చౌవల్, మూలనివాసి మాలజీ, కర్కప్రేమ్, బొమ్మ అనిల్ కుమార్ మహరాజ్ కర్కనాగరాజు కుటుంబాన్ని ఆత్మీయంగా ఆహ్వానించారు. బుద్ధుని పంచశీల ఖండువలతో సత్కరించి అతిథులైన తెలంగాణ కుటుంబానికి బుద్ధుడి పంచశీల ఖండువలు కప్పి, ముంబై మహానగరానికి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సమానత్వం, సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేకంగా నిలిచిందని, అంబేద్కర్ ఆశయాలను హృదయంలో పెట్టుకున్న ఈ సందర్శన కేవలం యాత్ర మాత్రమే కాకుండా, బహుజన ఉద్యమానికి మరింత శక్తినిచ్చే సంకల్ప యాత్రగా నిలిచింది.

# పదో తరగతి ఫలితాల్లో మరియు పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రభంజనం





**హైదరాబాద్, ఏప్రిల్ 20:** విద్యా నైపుణ్యానికి మారుపేరుగా నిలిచే ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ (ఖూా) మరియు పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఇటీవల విడుదలైన జదీూజు పదో తరగతి ఫలితాల్లో అఖండ విజయాన్ని సాధించాయి. నగరంలోని ఈ విద్యాసంస్థలు వంద శాతం (100%) ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, విద్యార్థులు రికార్డు స్థాయి మార్కులతో సత్తా చాటారు. మొత్తం ఫలితాల్లో 237 మంది విద్యార్థులు 95 శాతం పైగా మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, 716 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులను సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే 1582 మంది విద్యార్థులు 80 శాతం పైగా స్కోర్ నమోదు చేయగా, మొత్తం విద్యార్థులలో 98 శాతం మంది 60 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణులై విద్యాసంస్థల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ మరియు ఎమ్మెల్సీ, విద్యాసంస్థల చైర్మన్ మల్క కొమరయ్య గారు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ర్యాంకులకే పరిమితం కాకుండా సామాజిక స్పృహ కలిగిన బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. చైర్మన్ మల్క కొమరయ్య గారు మాట్లాడుతూ, విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అసాధారణ ఫలితాలు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. సీఈఓ మల్క యశస్వి మరియు డైరెక్టర్ ఏ. సుశీల్ గారు విద్యార్థులను అభినందిస్తూ, నాణ్యమైన విద్యను అందించడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని పునరుద్ఘాటించారు.

# రక్షణ కవచంగా నిలవనున్న నిఘా నేత్రాలు

**- ఏసీపీ శంకర్ రెడ్డి**

**మేడ్చల్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** సీసీ కెమెరాలు నీర నియంత్రణకు పనిచేయడమే కాకుండా రక్షణ కవచంగా నిలుస్తాయని మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి అన్నారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ రాజ బొల్లారం తండాలో కౌన్సిలర్ శాంతి రాజు నాయక్ 2.5లక్షల సొంతనిధులతో ఏర్పాటు చేయించిన 16 సీసీ కెమెరాలను సోమవారం మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి ప్రారంభించారు. ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ శాంతి రాజు నాయక్ సీసీ కెమెరాలను ప్రజల భద్రతే ధ్యేయంగా ఏర్పాటు చేయడాన్ని ఎసిపి శంకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘా వల్ల దొంగతనాలకు అడ్డుకట్ట పడుతుందని, నేరస్థులను త్వరగా పట్టుకోవడానికి ఈ సాంకేతికత ఎంతో దోహదపడుతుందని వివరించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ మన్మథ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలోత్ రాజు నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తుల్ కాంతమ్మ అమ్మవారి ఆలయంలో ఘనంగా వార్షికోత్సవం



**బోయిన్‌పల్లి,ఏప్రిల్ 20.(ప్రజా జ్యోతి):** కోరిన కోర్కెలు తీర్చే తల్లి తుల్ కాంతమ్మ అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే ఆమె కరుణాకటాక్షాలు కురిపిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్‌పల్లి పెన్షన్ లైన్ మోర్ గల్లీలోని శ్రీ తుల్ కాంతమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ట తొలి వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్ ఆలయంలో నిర్వాహకులు హనుమంతరావు, సురేష్, ఆత్మరావ్, జగదీష్‌లతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కళావతి, నారాయణ,సత్యనారాయణ, జైరాజ్, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మనోవికాస్ నగర్‌లో గేమింగ్ జోన్ ప్రారంభం



**బోయినపల్లి ఏప్రిల్ 20. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఆరో వార్డు మనోవికాస్ నగర్‌లో పిల్లలు ఏర్పాటు చేసిన గేమింగ్ జోన్‌ను బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత మరియు పిల్లలు తమ ప్రతిభను సృజనాత్మకంగా అభివృద్ధి చేసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండుగుల యాదగిరి, సందీప్, ప్రభు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఏనుముల లింగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం పరమపదించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వారికి తక్షణ సహాయంగా రూ. 3వేల రూపాయలు మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. అదేవిధంగా అంతారం గ్రామ సర్పంచి బైరపాగా జంగమ్మ బాలస్వామి తమ వంతుగా రూ. 3వేలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సౌడమోని చంద్రయ్య,పొద్దుటూరి శ్రీధర్,బుడ్డొల్ల వెంకటయ్య,ఎనుముల మల్లయ్య ,సౌడమోని వెంకటయ్య,సౌడ మోని ఆంజనేయులు,ఎనుముల శ్రీశైలం,ఎనుముల రవి,డీలర్ కావలి యాదగిరి తదితరులున్నారు.

# మెరుగైన వసతి, నాణ్యామైన ఆహారం అందించాలి

**ఎంపీడీవో రాధారాణి**

**గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు**



**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. యాచారంలోని గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను ఎంపీడీవో రాధారాణి ఆకస్మికంగా తనిఖీ తనిఖీ చేసి విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత, స్టాకు, మెనూ, కూరగాయలతో పాటు విద్యార్థులకు వండి పెడుతున్న ఆహారాన్ని పరిశీ లించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాల న్నారు. వంటల్లో నాణ్యత పాటించాలని మెనూ ప్రకారం తాజా కూరగాయలతో ఆకు కూరలతో భోజనం వండాలన్నారు. ఆహారంలో నాణ్యాతా ప్రమాణాలు పాటించకపోతే సమస్యను తమ దృష్టికి తేవాలని విద్యార్థులను కోరారు. వంట గదిలో, ఇతర పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి... పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని బ్లాక్.. సి, రోడ్ నెం. 5లో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి జలమండలిలో సోమవారం జరుగుతున్న ప్రజాపాలనలో భాగంగా డిజిఎం శ్రీనివాస్ రాజును కలిసి వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఇప్పటికే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కి వినతినందించమని ,ఆయన అదేశాలమేరకు సోమవారం జలమండలి ప్రజావాణిలో వినతినందించినట్లు చంద్రారెడ్డి తెలిపారు. సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చంద్రారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్, పాపిరెడ్డి నగర్ వాసులు వనం ఆంజనేయులు, భాస్కర్ గుప్తా, రమేష్, ఏ. చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ రేడియాలజీ గ్రాడ్యుయేషన్ డే అవార్డులు

### బిఎంసి డాక్టర్ పివి చలం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):**భాస్కరా మెడికల్ కాలేజ్ బిఎంసి ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ రేడియాలజీ విభాగంలో గ్రాడ్యుయేషన్ డే అవార్డు బిఎంసి డీన్ డాక్టర్ పి వి చలం చేతుల మీదుగా సర్టిఫికెట్ను తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారురాలు ఉమెన్ టీజర్ ఫెడరేషన్ అధ్యక్షురాలు మన్య బోయిన రేణుక యాదవ్ కుమార్తె డాక్టర్ జి. ప్రనిత యాదవ్ కి పీజీ పట్టాను బహుకరించినారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత మాట్లాడుతూ... పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా తమ సేవలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేష్. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీజీవో ఎంబి కృష్ణ యాదవ్. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షురాలు మన్నేబోయిన దుర్గా మాధవి యాదవ్ సూర్య ప్రకాష్ రావు. సరళ ఏం గోపాల్ యాదవ్. ఎంబి విజయకుమార్ యాదవ్. ఎం వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు విద్యా ప్రస్థానంలో ప్రీ స్కూల్ కీలకం..

### కిడ్స్ జీ స్కూల్ ప్రారంభించిన సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** చిన్నారుల విద్యా ప్రస్థానంలో ప్రీ స్కూల్ కీలక పాత్ర పోషిస్తోందని గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కేవీ రెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కిడ్స్ జీ ప్రీ స్కూల్ ను సాయిపేట శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లల మేధస్సు, భావోద్వేగాలు, సామాజిక నైపుణ్యాలు వేగంగా అభివృద్ధి చెందే సమయంలో ప్రీ స్కూల్ ద్వారా సరైన మార్గదర్శనం లభిస్తుందన్నారు. ప్రీ స్కూల్ విద్య పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పాఠశాల విద్యకు సులభంగా అలవాటు పడేలా చేసి పిల్లలలో సామర్థ్యం, ఆలోచనా శక్తి కూడా పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ రెడ్డి నగర్ కిడ్స్ జీ బ్రాంచ్ హెడ్స్ నాగ భవాని, హేమంత్ స్కూల్ సిబ్బంది సరస్వతీ, నేహా, విజయేందర్ రెడ్డి, అశోక్, ఆయమ్మ సునీత, నాయకులు దొడ్ల నాగరాజు, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి నగర్‌లో ఘనంగా 'రీలైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్' ఘనంగా ప్రారంభం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 'రీలైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బాలు నాయక్, కుందూరు జయవీర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ఆసుపత్రిలోని అత్యాధునిక ఫిజియోథెరపీ యూనిట్, గైట్ ట్రైనింగ్ సిస్టమ్స్ మరియు న్యూరో కేర్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. పక్షవాతం, వెన్నెముక గాయాలు మరియు మెదడు సంబంధిత సమస్యలతో బాధపడే వారు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి ఇలాంటి ప్రత్యేక పునరావాస కేంద్రాల అవసరం ఎంతో ఉందన్నారు. అత్యాధునిక టెక్నాలజీని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "న్యూరో సంబంధిత సమస్యలతో బాధపడే రోగులు శారీరక ఇబ్బందులతో పాటు మానసిక వేదనకు గురవుతుంటారు. కేవలం మందులతోనే కాకుండా, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ మరియు ఆక్యుపేషనల్ థెరపీ వంటి సమగ్ర చికిత్సల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఎవరిపై ఆధారపడకుండా వారి పనులు వారు చేసుకునేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అనుభవజ్ఞులైన నిపుణుల పర్యవేక్షణలో 24 గంటల నర్సింగ్ సదుపాయంతో పాటు హోమ్ కేర్ సేవలను కూడా అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ సెంటర్‌లో పక్షవాతం (స్ట్రోక్), పార్కిన్సన్స్, మరియు వెన్నెముక గాయాల బాధితులకు తక్కువ కాలంలోనే కోలుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్స అందించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య నిపుణులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## మచ్చబొల్లారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సమగ్ర పరిశీలన

### - మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో సమగ్ర తనిఖీ



**అల్వాల్, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం ప్రాంతంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో హెడ్‌మాస్టర్ శ్రీ రామకృష్ణ గారి సమక్షంలో పాఠశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యకలాపాలు, మౌలిక వసతులు మరియు విద్యార్థుల అభ్యాస స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో బోధన విధానం, ఉపాధ్యాయుల బోధన నైపుణ్యం, విద్యార్థుల హాజరు శాతం మరియు వారి విద్యా స్థాయిని పరిశీలించారు. విద్యార్థులు పాఠాలను అర్థం చేసుకునే విధానం, ప్రశ్నలకు సమాధానాలివ్వగల సామర్థ్యం వంటి అంశాలను కూడా గమనించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత మరియు భోజన తయారీ విధానాన్ని సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహారాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలోని సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌ల పరిస్థితిని పరిశీలించి, అందులోని పరికరాల పనితీరు, వినియోగం మరియు నిర్వహణపై సమీక్షించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకునేలా మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఆడియో–వీడియో పరికరాల వినియోగం, డిజిటల్ బోధన సౌకర్యాల ప్రభావాన్ని కూడా పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, ముఖ్యంగా మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం మరియు అభ్యాసంపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, అవసరమైన మెరుగుదలల కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన మరియు ప్రోత్సాహకరమైన విద్యా వాతావరణకల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు మరియు పాఠశాల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం యాదవ్, సర్వేష్ యాదవ్, డి. స్వామి, సంపత్ యాదవ్, దేవా, కొండల్ రెడ్డి, సందీప్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో హీట్‌వేవ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

### ఎండల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### బస్సు స్టాండ్ రైల్వే స్టేషన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు: కలెక్టర్





**ఇబ్రహీంపట్నం 20 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్‌వేవ్)నేపథ్యంలో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రత (హీట్‌వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హీట్‌వేవ్ ప్రభావం వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, చెమటలు ఎక్కువగా పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. కూలీలు, కార్మికులు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారి తగిన చర్యలు తీసుకోవాలని, బస్సు స్టాండ్ , రైల్వే స్టేషన్ ల దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో షెడ్డు, తాగునీరు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారికి కలెక్టర్ సి నారాయణరెడ్డి సూచించారు. జిల్లాలోనీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ దవఖానాలలో డాక్టర్లు, సిబ్బంది మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డిఆర్ఓ సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

### - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు,ఐఎన్టీయుసీ రాష్ట్ర నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మయూరి నగర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ లో ఉన్న హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ప్రాంగణంలో శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్,కృష్ణ ముదిరాజ్,మన్నేపల్లి సాంబశివ రావు,మోహన్ రెడ్డి,తిరుపతి,ప్రభాకర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,కృష్ణ గౌడ్,రాంచందర్,రవి,రెహమాన్,శివ,విష్ణు,శివ కుమార్,వాసు,శంకర్ రావు,మహిళల నాయకులు సంగీత గౌడ్,శ్రీదేవి,అనిత,శశిరేఖ,శ్రీజ రెడ్డి పాల్గొన్నారు..



# గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

-. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ భోజన నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

-. విద్యార్థులతో మమేకమై వారి అభ్యాస స్థాయిని పరిశీలిస్తున్న డైరెక్టర్





**బోయినపల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎం. సంతోష్, ఐఏఎస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ వారోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పర్యటనలో పాఠశాల కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పాఠశాలలో జరుగుతున్న బోధన కార్యక్రమాలను సమీక్షించి, విద్యార్థులతో నేరుగా మమేకమై వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమంపై తన నిబద్ధతను తెలియజేస్తూ, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి, వంటశాల మరియు భోజనశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార తయారీ విధానం, నిల్వ పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్యార్థుల ఆరోగ్య రక్షణకు అత్యున్నత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమ చర్యలపై డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాల అభివృద్ధి, సంస్థ పరిపాలన, సమగ్ర అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆర్. కోటాజీ, ఏసీఎంఓ అశోక్, క్రీడాధికారి జ్యోతి, జీసీడీఓ సునీత, పాఠశాల హెచ్డబ్ల్యూఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ముందే కాలువల పూడిక తీయడం వేగవంతం

**- నీటి ప్రవాహం మెరుగుదలకు చర్యలు, వరద ముప్పు తగ్గించడమే లక్ష్యం -- మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ అల్వాల్ హరిజన బస్తీ లో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువలు, నాళాలలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించే పూడిక తీయడం పనులను వేగవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హరిజన బస్తీ, ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతంలో ఆమె స్వయంగా పర్యటించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలువలు మరియు నాళాల్లో పేరుకుపోయిన పూడిక వల్ల నీటి ప్రవాహం అడ్డంకులకు గురవుతుందని, దీనివల్ల వర్షాకాలంలో నీరు నిల్వవడి వరదల ముప్పు పెరుగుతుందని తెలిపారు. పూడిక తీయడం ద్వారా నీటి ప్రవాహం సులభతరం అవుతూ, నీటిపారుదల వ్యవస్థ మెరుగుపడుతుందని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ చర్యలు ఎంతో అవసరమని వివరించారు. ప్రాంతంలో కొనసాగుతున్న పనులను దగ్గరగా పరిశీలిస్తూ, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా సమయానికి పనులు పూర్తి చేయాలని, ప్రతి కాలువ పూర్తిగా శుభ్రపరచబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్థానిక ప్రజల సమస్యలను వినిపిస్తూ, వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్, మహేష్, అంజయ్య, మహేందర్ గౌడ్, మిట్టు, వీరమణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్‌లో నిలిచిపోయిన రోడ్డు పనులు -- ప్రజల ఆవేదన

**15 రోజులుగా పనులు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు -- వెంటనే స్పందించాలంటూ అధికారులకు విజ్ఞప్తి**

**అల్వాల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** అల్వాల్ పరిధిలోని ఇంద్రానగర్, 135 వెంకటాపురం డివిజన్‌లో రోడ్డు అభివృద్ధి పనులు గత 15 రోజులుగా నిలిచిపోయి ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రారంభించిన పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల రహదారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ప్రస్తుతం రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోయి, మట్టి, రాళ్లతో ప్రమాదకరంగా మారింది. వాహనదారులు రాకపోకలు సాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తరచుగా జారి పడే పరిస్థితి నెలకొంది. పాదచారులు కూడా సురక్షితంగా నడవలేని స్థితి ఏర్పడింది. స్థానిక నివాసితులు పనులు ప్రారంభమైనప్పుడు త్వరగా పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఎటువంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రాంతంలో దుమ్ము ఎక్కువగా ఎగిసిపడుతోంది. ఇది స్థానిక ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు. ప్రజలు సంబంధిత అధికారులను వెంటనే స్పందించి, రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. కనీసం తాత్కాలికంగా అయినా రహదారిని సరిచేసి, ప్రజలకు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, పనులను వేగవంతం చేయడం అత్యవసరమని వారు స్పష్టం చేస్తున్నారు.



# ఈదురుగాలులతో భారీ చెట్లు నేలకొరిగి రాకపోకలకు అంతరాయం







**బోయిన్ పల్లి, ఏప్రిల్ 20.(ప్రజా జ్యోతి):** ఈదురుగాలుల ప్రభావంతో ఓల్డ్ బోయినపల్లి, ఆర్ ఆర్ నగర్ పరిధిలోని కళింగ ఎంక్లేవ్, స్వర్ణదామ నగర్, జ్ఞాన మందిర్ ప్రాంతాల్లో భారీ చెట్లు నేలకొరిగాయి. చెట్లు రోడ్లపై పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానికుల సమాచారం మేరకు స్పందించిన ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వెంటనే చర్యలు చేపట్టారు. అర్బన్ డెవలప్మెంట్ సూపర్వైజర్ గణేష్‌కు ఆదేశాలు జారీ చేసి, ముద్దమందారం బృందాన్ని వెంటబెట్టుకుని చెట్లు తొలగించే పనులు చేపట్టించారు. త్వరిత చర్యల వల్ల రోడ్లు శుభ్రం చేయబడగా, రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. స్థానికులు అధికారుల స్పందనను అభినందించారు.

# పట్నం మహేందర్ రెడ్డిని కలిసిన ఆర్డీవో



**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డిఓ గా ఇటీవల నియమితులైన పార్థసింహారెడ్డి సోమవారం శాసనమండలి ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పటిష్టమైన ప్రజాపాలనకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని ఆర్డీవోకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చొరవ తీసుకోవాలన్నారు.

# శ్రీ వారాహి టీ ప్యాలెస్ ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**అల్వాల్ సర్కిల్ జొన్నబండ లో స్థానిక వ్యాపార రంగానికి మరింత ఊతం ఇస్తూ శ్రీ వారాహి టీ ప్యాలెస్ ను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించి, యజమాని రాచకొండ వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “ఇక్కడ అందిస్తున్న టీ చాలా రుచికరంగా ఉంది. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఇలాంటి వ్యాపారాలు మరింతగా అభివృద్ధి చెందాలి. యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలి. ఈ తరహా టీ ప్లాజాలు ఇంకా అనేక చోట్ల ప్రారంభమై, మరెందరికో ఉపాధి కల్పించాలి” అని ఆకాంక్షించారు. టీ షాప్ యజమాని వెంకటేష్ మాట్లాడుతూ... “ఎమ్మెల్యే గారి ఆశీర్వాదంతో ఈ టీ ప్యాలెస్ ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. కస్టమర్లకు రుచికరమైన, నాణ్యమైన టీ అందిస్తూ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం” అని తెలిపారు. స్థానికంగా మంచి స్పందన పొందేలా ఈ టీ ప్యాలెస్ ఏర్పాటుచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్ నార్ల సురేష్, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందడిగా సాగింది.

# ముదిరాజ్ పాదయాత్రకు ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు



**పరిగి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో చండీ ముదిరాజ్ మత్స్యకారుల సంఘం, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఏరన్‌పల్లి శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొడంగల్ నుండి అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వరకు సాగే ఈ పాదయాత్ర సందర్భంగా ఆయన, ముదిరాజ్ సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ, ఉపాధి అలాగే రాజకీయ రంగాల్లో తగిన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ముదిరాజ్ వర్గాన్ని బీసీ–డి నుండి బీసీ–ఏలో చేర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండుతున్న వేసవి ఎండలను లెక్కచేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్న వారందరూ క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చండీ ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత, రాష్ట్ర నాయకులు కుర వెంకటయ్యలు ఐక్యవేదికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, గన్‌పార్క్‌లో జరిగే ముగింపు సభకు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘ నాయకులు చంద్రప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం అవసరం

### -పోషన్ పఖ్వాడ వారోత్సవాలలో తాండూరు సిడిపిఓ



**తాండూరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గోనూర్ అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడీ రేణుక ఆధ్వర్యంలో పోషన్ పఖ్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ సిడిపిఓ కాంతారావు,డిసిపిఓ శ్రీకాంత్, సూపర్వైజర్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి నరేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు, అంగన్వాడీ విద్యార్థుల తల్లిదండ్రులకు పోషన్ పఖ్వాడ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే పోషన్ పఖ్వాడ కార్యక్రమం మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు గర్భిణీలు, బాలింతలు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానికంగ లభించే ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ -- ఎస్.ఆర్.టి ఫౌండేషన్ సేవలకు ప్రశంసలు



**పరిగి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని ఎం.పి.పి.ఎస్ సుల్తాన్‌పూర్ తండా పాఠశాలలో సోమవారం విద్యాభివృద్ధికి దోహదపడే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఆర్.టి ఫౌండేషన్ అలాగే ఆర్.ఏ.ఐ.ఎస్.ఈ (రీడింగ్ అండ్ అకడమిక్ ఇంప్రూవ్మెంట్ త్రాట్ స్కూల్ లైబ్రరీ అండ్ ఎడ్యుకేషన్స్) సంస్థల సౌజన్యంతో మండలంలోని వివిధ పాఠశాలలకు పుస్తకాల ర్యాక్‌లతో పాటు విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాధానోపాధ్యాయులు యూసుఫ్, పాఠశాల తరపున ఎస్.ఆర్.టి ఫౌండేషన్ చైర్మన్ తన్వీ కొడాలి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మంచనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాల్లో ఉన్న వారు మారుమూల గ్రామీణ ప్రాంతాల పాఠశాలలను ఆదరించి, విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. "అన్ని దానాలలోకన్నా విద్యాదానం గొప్పది" అనే మాటను సాకారం చేస్తూ ఈ సంస్థలు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, పాఠశాల తరఫున ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# దోస్ట్ అడ్మిషన్ల ప్రచారానికి శ్రీకారం -- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేత గోడపత్రిక ఆవిష్కరణ

### డిగ్రీ ప్రవేశాలపై అవగాహన పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమం



**అల్వాల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరి అధ్యాపకులు (డోస్ట్) అడ్మిషన్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా నేడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డిగ్రీ చదువుల కోసం దోస్ట్ ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా అప్లై చేసుకునే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉన్నత విద్య లక్ష్యాలను సాధించాలని సూచించారు. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ ప్రవేశాల ప్రక్రియలో భాగంగా గోడపత్రిక ద్వారా అవసరమైన సమాచారం విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు చేరేలా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డోస్ట్ ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పారదర్శకంగా, సులభంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులు ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్ పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు డాక్టర్ బ్రిజేశ్, డాక్టర్ హరిత, డాక్టర్ మల్లిక, డాక్టర్ లలిత, డాక్టర్ ప్రదీప్, పి. శైలజ, పి. వపి. వనజ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళాశాల సిబ్బంది మాట్లాడుతూ, డోస్ట్ ప్లాట్‌ఫామ్ ద్వారా విద్యార్థులకు పారదర్శకంగా, సులభంగా డిగ్రీ ప్రవేశాలు లభిస్తాయని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గోడపత్రికల ద్వారా అడ్మిషన్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్ విధానం, ముఖ్యమైన తేదీల గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ప్రచారం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్యలోకి అడుగుపెడతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈకో టూరిజంతో అనంతగిరి కొత్తరూపం

### -పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి

### -శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** అనంతగిరి ప్రాంతం ఈకో టూరిజం ద్వారా పూర్తిగా రూపురేఖలు మారబోతున్నాయని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పర్యాటకులకు ఆకర్షణీయమైన వాతావరణం కల్పించేందుకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సోమవారం అనంతగిరి గుట్టలో ఈకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల భాగంగా అనంతగిరి ఈకో అర్బన్ పార్క్, కొండల వీక్షణ గోపురం, పర్యావరణ ఉద్యానవనం, అటవీ అతిథి గృహంలోని "డెక్కన్ వుడ్స్ అండ్ ట్రైల్స్ -- ది బ్రీజ్" ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సి. సువర్ణ, ఇతర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, అనంతగిరిని పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల వికారాబాద్ జిల్లా దశలవారీగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకో టూరిజం ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అనంతగిరి ప్రాంతంలో ఔషధ గుణాలు కలిగిన మొక్కలు అధికంగా ఉండటంతో పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. తదుపరి, మూసీ నది జన్మస్థలాన్ని అధికారులు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఆరోగ్య రక్షణకు ముందడుగు

### - సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** జిల్లాలో సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ముందస్తు చర్యగా వ్యాక్సినేషన్‌పై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్ పి వి వైరస్ వల్ల వచ్చే సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు హెచ్ పి వి వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే హెపటైటిస్– బి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా లివర్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని చెప్పారు. 14--15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, జిల్లా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో చదువుతున్న బాలికలకు తక్షణం వ్యాక్సినేషన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ సుదీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహణ

### - నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు కలిసి బసవన్న ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం, సదాచారం కోసం బసవన్న చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా ఆయన ఇచ్చిన సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. బసవన్న బోధనలను ఆచరణలో పెట్టి సమానత్వం, సౌభ్రాతృత్వం, సేవాభావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ సుధీర్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ వాసు చంద్ర, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి తదితర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రబీ వరి కొనుగోళ్లు ముమ్మరం - 27 నుంచి కేంద్రాల ప్రారంభం, లక్ష మెట్రిక్ టన్నుల లక్ష్యం

### - జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకటాచారి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో రబీ సీజన్ 2025-26 వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి (రెవెన్యూ) అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలో మొత్తం ఒక లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం, 10 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈనెల 27వ తేదీ నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. వరి కొనుగోళ్లు వేగవంతం చేయడానికి మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతులు చేపట్టాలని, అవసరమైన హమాలీలను నియమించి పనులు ఆలస్యం లేకుండా జరగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం రబీ 2024-25 సిఎంఆర్ గడువును పొడిగించిన నేపథ్యంలో, పెండింగ్ డెలివరీలను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో టెంట్లకు బదులుగా కర్రలతో పోరకలను ఉపయోగించాలని, కేంద్రాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, డీఆర్డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ తాండూర్ అనిత, డీఆర్ఓ వాసుచంద్ర, జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### -కోటబాస్పల్లి సబ్స్టేషన్ పరిధిలో మరమ్మత్తు పనులు
### -వెల్లడించిన విద్యుత్ శాఖ డి ఈ భాను ప్రసాద్



**తాండూరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కోటభాస్పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తాండూర్ విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నేడు మంగళవారం ఉదయం (21ఏప్రిల్ 2026) 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు తాండూరు, చించొల్లి ప్రధాన రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న నేషనల్ హైవే పనులలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా జిన్గుర్తి గేటు నుండి మల్కాపూర్ వం-కు గల విద్యుత్తు స్తంభాలు (పోల్స్) షిఫ్టింగ్ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందు నిమిత్తం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని తెలియజేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. అట్టి పనులు పూర్తి అయిన వెంబడే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు.

# బాలికలకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి

### - వైద్యాధికారి డాక్టర్ రుబియానాజ్



**యాలాల (ఏప్రిల్ 20):** ప్రజా జ్యోతి రానున్న రోజుల్లో గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు 9 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని యాలాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ రుబియానాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాక్సిన్‌పై ఎటువంటి అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. 9 నుంచి 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే నివారించవచ్చున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె సూచించారు.

# మాట ఇచ్చారు- మాట నిలబెట్టుకున్నారు

### -సిఆర్ఆర్ నిధులతో మూడు కోట్ల 75 లక్షలు
### -జీవన్గి టూ మంతటి రోడ్డు పనులు ప్రారంభం
### -ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన
### -మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి
### -జీవన్గి ప్రజలు

**బషీరాబాద్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి టు మంతటి వరకు రహదారి నిర్మాణం పనులు జోరుగా ప్రారంభమయ్యాయి సి ఆర్ ఆర్ నిధుల ద్వారా రూ మూడు కోట్ల 75 లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నారు ఈ రహదారి పూర్తి అయితే ఈ చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు తాండూర్ వెళ్లడానికి రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో జీవన్గి టూ మంతటి వరకు, మంతటి టు నారాయణపూర్ వరకు రోడ్ వేయిస్తామని మాట ఇచ్చారు మాట నిలబెట్టుకున్నారు ఇదే కాకుండా బషీరాబాద్ టు కరణ్ కోట్ వరకు 33 కోట్లతో శరవేగంగా రోడ్డు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జీవన్గి టు జెట్టూరు వరకు కూడా రోడ్డు పనులకు ప్రపోజల్ పంపించడం జరిగింది. బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలకు లింక్ రోడ్లు కావడంతో ప్రజలు సంతోష వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణ లకు ప్రత్యేకంగా కృషిచేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలని బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు జీవన్గి మంతటి గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు సంతోషవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్గి మంతటి గ్రామ పెద్దలు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హంపి రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, అరబ్ నసీర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

### -సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన సంఘసంస్కర్త బసవేశ్వరుడు
### -డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** సమానత్వ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు శ్రీ బసవేశ్వరుని జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎంఆర్‌పీ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల, లింగ, వర్ణ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన బసవేశ్వరుని బోధనలు నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సర్వసమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణం తో పాటు వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న

### - తాండూరు మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి



**యాలాల (ఏప్రిల్ 20) ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఐదవ వార్డ్‌కు చెందిన ఎరుకలి అలవేలు సాయిలు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి హాజరై గృహ యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సీహెచ్ శివయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనంద్ రావు, వికారాబాద్ జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు అక్బర్ బాబా, ఏఎంసీ డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్ (చిన్న), ఉప సర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి, వార్డ్ సభ్యులు గడ్డం బస్వారాజ్ గౌడ్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బంట్వారంలో ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

### బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త
### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బంట్వారం సర్పంచ్ డి,మల్లేశం



**బంట్వారం ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని సోమవారం మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బంట్వారం సర్పంచ్ డి, మల్లేశం మాట్లాడుతూ,,, బసవేశ్వరుడు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కుల వ్యవస్థను వ్యతిరేకించి, సమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు అని అన్నారు, బసవన్న సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన చేసిన సంఘ సంస్కరణలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, లింగయత్ సంఘం, గ్రామ పెద్దలు గ్రామస్తులు స్థానిక ఎస్ఐ విమల, తదితరులు పాల్గొన్నారు.